ప్రజాజ్యోతి
శనివారం
25 ఏప్రిల్ 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల,
జగిత్యాల, పెద్దపల్లి

# గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో ఆపరేషన్ల సంఖ్య పెంచాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

- క్రిటికల్ కేర్, ఐసీయూ,ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీలు ప్రారంభించాలి
- గోదావరిఖని జనరల్ హాస్పిటల్
- జనరల్ సర్జన్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

2



## డంపింగ్ యార్డ్ రద్దు కోసం ఉద్యమిస్తాం

- ఎస్టి, ఎస్సి, బిసి, గవర్నర్ ను కలుస్తాం
- ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హుజురాబాద్, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :**
హుజురాబాద్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ రద్దు చేసేంతవరకు బిజెపి ఉద్యమిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ రద్దు కోసం ఆందోళన నిర్వహించారు.

2



## ఉపాధి హామీ పథకంలో ఆదర్శంగా నిలిచిన ఫీల్డ్ అసిస్టెంట్
# జిల్లా కలెక్టర్ నగదు పురస్కారం

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి;**
కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత కోసం ప్రవేశ పెట్టిన ఫేస్ అథెంటికేషన్ యాప్ ద్వారా కూలీల హాజరును నమోదు చేయడంలో స్వప్న విశేష ప్రతిభ పథకం అమల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా, ఓదెల మండలం లోని కొలనూర్ గ్రామం జిల్లాలోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. గత వారం రోజులుగా నిరంతరాయంగా రోజుకు గరిష్టంగా 194 మంది కూలీలతో పని చేయిస్తూ జిల్లాలోనే రికార్డు స్థాయిలో కూలీల హాజరును నమోదు చేస్తున్నందుకు గాను, ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మిడిదొడ్డి స్వప్నను జిల్లా యంత్రాంగం అభినందించింది.ఈ మేరకు

2

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



2

**తిమ్మాపూర్ ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ జిల్లాతిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో బొప్పు వనిత సంపత్ దంపతులు ఇందిరమ్మ ఇంటికి శుక్రవారం గృహప్రవేశం జరుపుకోగా, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య



## నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..
- రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి కార్యాలయా నిర్మాణ పనులు పూర్తి కావాలి..
- మండలంలోని పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి..
- ముత్తారం మండలంలో ఫీల్డ్ స్థాయిలో పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

2



## గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో ఆపరేషన్ల సంఖ్య పెంచాలి

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్-24 ప్రజా జ్యోతి;**
గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో ఆపరేషన్ల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారుగోదావరిఖని జనరల్ హాస్పిటల్ పని తీరుపై *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ* ఆసుపత్రిలో ఆపరేషన్ల సంఖ్యను పెంచాలని, ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీలను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ కేర్ ఐసీయూలో సర్జరీలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని గమనించి, అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య సిబ్బంది విధులను కచ్చితంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్, డి సి హెచ్ ఎస్ శ్రీధర్, హెచ్ఓడీ డాక్టర్. మంజూష, డాక్టర్ లు అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు

### ఉపాధి హామీ పథకంలో ఆదర్శంగా నిలిచిన ఫీల్డ్ అసిస్టెంట్


## జిల్లా కలెక్టర్ నగదు పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో *గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష* స్వప్న కు ర 5,000 రూపాయలు నగదు పురస్కారం (చెక్ రూపంలో) అందించి సత్కరించారు. ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంలో కొలనూర్ గ్రామం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. జిల్లాలోని ఇతర పంచాయతీలు కూడా ఇదే స్ఫూర్తితో కూలీలకు గరిష్ట స్థాయిలో పని కల్పించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని,అదనపు జిల్లా కార్యక్రమ సమన్వయకర్త సత్యనారాయణ, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లోన్లకు ఇంటర్వ్యూలు నిర్వహణ

**వీణవంక, ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి )**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్సీ యాక్షన్ ప్లాన్ 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలో లోన్ల మంజూరుకు ఇంటర్వ్యూలు శుక్రవారం నిర్వహించారు. ఈ సంవత్సరానికి మండలానికి మొత్తం 20 యూనిట్లు టార్గెట్‌గా కేటాయించబడినట్లు అధికారులు తెలిపారు.ఓబీఎంఎంఎస్ ద్వారా మొత్తం 100 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 62 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అభ్యర్థుల అర్హతలు, వ్యాపార ప్రణాళికలు, ఆర్థిక స్థితి తదితర అంశాలను పరిశీలిస్తూ ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సెలెక్షన్ కమిటీ చైర్మన్‌గా ఎంపీడీఓ కత్తి శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు. కమిటీ సభ్యులుగా మండల ప్రత్యేక అధికారి వి. సొలోమన్ రాజు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, మండల వ్యవసాయ అధికారి గణేష్, మండల పశువైద్య అధికారి దాసరి శ్రీకాంత్, ఏపీఎం సుధాకర్ తదితరులు హాజరయ్యారు.అర్హులైన అభ్యర్థులకు త్వరలోనే లోన్లు మంజూరు చేసి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.



# డంపింగ్ యార్డ్ రద్దు కోసం ఉద్యమిస్తాం

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం కోసం ఏ విధంగా పోరాటాలు చేసామో డంపింగ్ యార్డ్ రద్దు కోసం అన్ని వర్గాల ప్రజలు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం వల్లే ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ (వేస్ట్ టు ఎనర్జీ) ప్లాంట్ ప్రతిపాదన వచ్చిందని ఆయన అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప డంపింగ్ యార్డ్ రద్దు కోసం చిత్తశుద్ధితో లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ ప్రతిపాదన చేసినప్పుడు మొట్టమొదటిగా వ్యతిరేకించింది తానేనని అన్నారు. ఈ ప్రాంతంలో భూముల విలువలు పడిపోవడంతో పాటు పిల్లను ఇచ్చే పరిస్థితి కూడా ఉండదని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్లను కలిసి హుజురాబాద్ పరిస్థితిని వివరిస్తానని ఆయన తెలిపారు. గవర్నర్ సైతం కలుస్తామని అన్నారు. బిజెపి లీగల్ సెల్ తో మాట్లాడి హైకోర్టులో కేసులు వేస్తామని తెలిపారు. బిజెపి ఒక్కసారి ఉద్యమం ప్రారంభిస్తే వెనకడుగు వేయదని, ప్రభుత్వం దిగివచ్చే వరకు వివిధ రూపాల్లో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఉద్యమ సెగ ప్రభుత్వానికి తాకే వరకు పోరాడాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు పంజాల మనోజ్, కొండ ప్రశాంతి, దామెర అనూష, కొలుగూరి సుమలత, లక్ష్మి దుర్గ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్హోత్రా, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బండారి రమేష్, మహాత్మా నగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కనకమల్లు, ఎండి అంకూస్, చంద్రమౌళి,అల్లాడి రఘు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టుతో ఖతం

**రాష్ట్ర ఐడిసి మాజీ చైర్మన్ ఈద విమర్శ.**

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)**
కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ అవినీతి జరిగిందని ఓట్ల రాజకీయం చేస్తుందని. రాష్ట్ర ఐ డి సి మాజీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి విమర్శించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలన హాయంలో నిర్మించని ప్రాజెక్టుని దేశంలోనే చరిత్రలో మిగిలిపోయే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కింది అని ఆయన కొనియాడారు. కాళేశ్వరం మహాభారత పద్మవ్యూహమని అభివర్ణించారు .దాన్ని పూర్తిగా చూడకుండా లక్ష కోట్ల అవినీతి జరిగిందని బురద చల్లడం సరైనది కాదు అని అన్నారు. దాని నిర్మాణానికి లక్ష కోట్లు వెచ్చించలేదని తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ వారు మాట్లాడితే బాగుంటదని వారికి హేతు పలికారు. ప్రాజెక్టును పరిశీలించకుండా దాని డిజైన్ తెలవకుండా మాట్లాడడం సరికాదు అని అన్నారు. ప్రాజెక్టు చెడిపోతే ఇప్పుడు ఉపయోగించుకుంటున్నారని ఆయన ప్రశ్నించారూ. ప్రాజెక్టు పరిశీలనలకు అన్నా నేను రెడీ అని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాలు విసిరారు. మాజీ సర్పంచ్ బైరం రమేష్. ఉన్నారు.



## నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**ముత్తారం, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)**మండలంలో నిర్మిస్తున్న నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం మండలంలో నిర్మాణంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పనులను వేగవంతం చేసి రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2, నాటికి కార్యాలయాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చర్యలు తీసుకుని పనులు గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే మండలంలో చేపట్టిన 28 పాఠశాల అభివృద్ధి పనులను వేసవి సెలవుల్లో పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.పాఠశాలల్లో పెయింటింగ్ సహా అన్ని పనులు సమయానికి పూర్తి చేయాలని అన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసిల్దార్ మధుసూదన్,ఏఈ పీఆర్ జగదీష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

**ముత్తారం ఏప్రిల్ ,24 (ప్రజా జ్యోతి)**మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లినేని బుచ్చాంరావు, మరియు మాజీ పి.ఎస్సి డైరెక్టర్ రాంపల్లి గోపాలరావు మామ మొగుళ్ళపల్లి గ్రామంలో పడిదెల బుచ్చారావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా శుక్రవారం రోజు మొగుళ్ళపల్లి గ్రామంలో వారి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి నాగిని జగన్ మోహన్ రావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదాం శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, సీనియర్ నాయకుడు కొండల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# మహిళా భవనాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**వేములవాడ,ఏప్రిల్24:ప్రజాజ్యోతి.** వేములవాడ మున్సిపల్ పరి ధిలో గల తిప్పాపూర్ లో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మహి ళా సంఘాల భవన నిర్మాణ ప నులకు మోక్షం లభిం చనుంది. శుక్రవారం పట్టణంలోని తిప్పా పూర్ ప్రాంతంలో గల 7, 8 వార్డుల్లో అసంపూర్తిగా ఉన్న భవనాల ను ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచనల మేరకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయి లో పరిశీలించారు. గతంలో ఈ భవనాల నిర్మాణ పనులు ప్రారం భమైనప్పటికీ వివిధ కారణాల వల్ల మధ్యలోనే నిలి చిపోయా యి. ఈనేపథ్యంలో చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్లు ఎల్ల శ్రీ నివాస్, మైలారం శ్రీనివాస్ లతో కలిసి భవన నిర్మాణ పురోగతిని, మిగిలి ఉన్న పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నా రు.వేములవాడ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ఆదేశాల మేరకు ఈ పర్యటన చేపట్టి నట్లు చైర్మన్ వెల్లడించారు. నిధులు విడుదలైన వెంటనే యుద్ధ ప్రాతిపది కన నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేస్తా మని తెలిపారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు అందుబాటు లోకి వస్తే వారు సమావేశాలు నిర్వహించు కోవడానికి, శిక్షణా కార్యక్రమాలకు ఎంతో సౌకర్యం గా ఉంటుందని ఆయన పేర్కొ న్నారు.తమ వార్డుల్లో ని సమస్యను గుర్తించి భవనాలను పూర్తి చేసేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు, చైర్మన్ పుల్కం రాజుకు స్థానిక కౌన్సిలర్లు మరియు మహిళా సంఘాల ప్రతి నిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, ఎఇ అనన్య, మున్సిపల్ సిబ్బంది, నాయకులు మరియు మహిళా తదితరులు పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**వేములవాడ,ఏప్రిల్,24:ప్రజాజ్యోతి.:** రుద్రంగి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి శుక్రవారం ఘనంగా శం కుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే హాజరయ్యారు. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, వారు భవన నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రుద్రంగి ప్రాంత అభివృద్ధిలో భాగంగా పోలీస్ స్టేషన్ సొంత భవనం ఏర్పాటు కావడం సంతోషకరమని, దీనివల్ల స్థానిక ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గీతే ఈ నిర్మాణాన్ని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుం టామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు

**ముస్తాబాద్, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబా ద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహారెడ్డి జన్మదిన సందర్భంగా బీఆర్ఎ స్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రవణ్ రావు, మాజీ సర్పంచ్ మరియు మాజీ డైరెక్టర్ కట్ట బాపూరావు, పార్టీ నాయకులు మెంగని మనోహర్, మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, గన్నేవాని పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్, సోషల్ మీడియా వారియర్స్ నాని, పల్లె సత్యం గౌడ్, గన్నే స్వామి, వంగూరి దిలీప్ పాల్గొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## అంతర్జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం



**గంభీరావుపేట ఎప్పడో లే 24 (ప్రజా జ్యోతి):**గంభీరా వుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామపంచాయ తీలో శుక్రవారం రోజున అంతర్జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారాం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.రామచంద్ర రెడ్డి వార్డు సభ్యులు మహేష్ యాదవ్ బిజిలి ఎర్ర సంతోష్ గౌడ్ రాణి రాకేష్ భానోత్ రమేష్ బరుకుటి రవి ఎల్లా గౌడ్ మల్లయ్య సత్తయ్య విజయ్ శంకర్ తోపాటు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు శాలువాతో సన్మానం



**ముస్తాబాద్ ఏప్రిల్ 24 ( ప్రజా జ్యో-తి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబా ద్‌కు నూతనంగా నియమితులైన తహసీల్దార్ మహమ్మద్ ఫారుక్ ను మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించారు. సంఘం మండల అధ్యక్షులు బొప్ప నర్సయ్య నేతృత్వంలో శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూ ర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, కొత్త తహసీల్దార్ ప్రజ లకు అందుబాటులో ఉండి, సమ స్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, మండల ఉపాధ్యక్షులు కుక్కల దేవేందర్, మెంగని శ్రీనివా స్, యూత్ జిల్లా నాయకులు శీలం స్వామి, బొప్ప శ్రీధర్, లక్ష్మణ్, మేకార్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం




**ఇల్లంతకుంట ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లం తకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో శుక్రవారం రోజు సర్పంచ్ గన్నేరం వసంతనర్సయ్య ఆధ్వర్యం లో ఘనంగా పంచాయతీరాజ్ దినో త్సవం జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తామని అన్నారు పంచాయతీరాజ్ లక్ష్యాలను తప్పకుండా అమలు చేస్తామని ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి మౌలిక వసతులు కల్పన పర్యావరణ పరిర క్షణ విద్య ఆరోగ్యం అభివృద్ధి స్వయం పాలన స్వయం అభివృద్ధి అనే నినా దాలను పాలకవర్గం మరియు గ్రామ ప్రజల సహకారంతో అమలు చేస్తాను అని అన్నారు తిరుపతి ఉప సర్పంచ్ ఎల్లవేణి రమేష్ వార్డు సభ్యులు లక్ష్మి రాణి అనిల్ రజనీకాంత్ శ్రీనివాస్ ANM రాజేశ్వరి ఆశ లు మల్లవ్వ భాగ్య అంగన్వాడి టీచర్ రామ IKP CA సత్య గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సమ్మెలో మహిళా కండక్టర్‌కు అస్వస్థత



**వేములవాడ,ఏప్రిల్,24 : ప్రజాజ్యోతి** తమ డిమాండ్ల పరిష్కారం కో సం వేములవాడ డిపోఎదుట ఆర్టీసీ కార్మి కులు చేపట్టిన సమ్మెలో శుక్రవారం రోజున అపశ్రుతి చోటుచేసుకుంది. నిరసనలో పాల్గొన్న రమాదేవి అనే మహిళా కండక్టర్ ఒక్కసారిగా స్పృ హతప్పి పడిపోయారు.దీనితో తోటి కార్మికులు వెంటనే అప్రమత్తమై,108 అంబులెన్స్‌లో ఆమెను ఏరియా ఆసు పత్రికి తరలించారు. ఈ ఘటనతో డిపో వద్ద ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి, సమస్యలను పరిష్కరిం చాలని కార్మికులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

## ఆర్టీసీని తక్షణమే ప్రభుత్వం లో విలీనం చేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలి

**అల్లాడి రమేష్ డిమాం డ్**



**వేములవాడ,ఏప్రిల్,24:ప్రజా-జ్యోతి.**ఆర్ టి సి కార్మికుల న్యా యమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమాలకు బిజెపి రాష్ట్ర నాయకులు, సిరి సిల్ల సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. హక్కుల కోసం కార్మికులు రోడ్లపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పించడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పక్షాన బిజెపి అండగా ఉంటుందని, వారి పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, నిన్న నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ బలవన్మరణానికి పాల్పడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. మృతి చెందిన డ్రైవర్ కుటుంబా నికి ఆయన తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. "ఆర్టీసీ కార్మికులు ఎవరూ అధైర్యపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దు.. ముఖ్యంగా ఆర్టీసీని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తిస్తామని, పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు కాలయాపన చేస్తోందని మండిప డ్డారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిరసన తెలుపుతున్న కార్మికు లతో చర్చలు జరపాలని, న్యాయమయినా కోర్కెలు తీర్చాలి అన్నారు

## జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు

**గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ మహేష్**



**ధర్మారం,ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):**జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవా న్నిపురస్కరించుకుని ధర్మారం మండలం కమ్మరిఖాన్‌పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శు క్రవారం గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ మాట్లాడుతూ, 1993 ఏప్రిల్ 24న 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమల్లోకి వచ్చిన దినాన్ని గుర్తుగా ప్రతి సంవత్సరం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని నిర్వహించ డం జరుగుతుందని తెలిపారు.గ్రామీణ స్వపరిపాలనను బలోపేతం చేయడం,అధికార వికేంద్రీకరణను ప్రోత్సహించడం, ప్రజాస్వామ్య వ్యవస్థను గ్రామ స్థాయిలో మరింత పటిష్టం చేయడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ ఇరుగురాల మహేష్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మజ్జి గ,కూల్ డ్రింక్స్ అందజేశారు.ఉప సర్పంచ్, పంచాయతీ ప్రమోద్ రెడ్డి, కార్యదర్శి,వార్డు సభ్యులు,ఎంఎల్‌హెచ్పి,ఆశ వర్కర్లు,గ్రామ

## వేములవాడ రాజన్న ఆలయంలో తెలంగాణ డీజీపీ ప్రత్యేక పూజలు



**వేములవాడ,ఏప్రిల్,24:ప్ర-జాజ్యోతి.**వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమే శ్వర స్వామి ఆలయాన్ని డీజీపీ శివధర్ రెడ్డి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీజీపీ ఆలయ వసతి గృహానికి చేరుకున్న వెంటనే పోలీస్ బృందం గౌరవ వందనం సమర్పించింది. అనంతరం ఆలయంలోకి ప్రవేశించిన ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వాచకంతో ఘనంగా స్వాగతం పలికారు. తరువాత స్వామివారి మండపంలో అర్చకులు వేద పండితులు తీర్థ ప్రసాదం అందజేసి ఆశీర్వచనం చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవా ల్, జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ రాధాబాయి, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, ఆలయ ఏఈఓ జి. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలులో గింజ కటింగు ఉండదు



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి మరియు పెద్దపల్లి లమండలంలోని తుర్కల మద్దికుంట, నిట్టూరు, నిమ్మనప ల్లి, పెద్దకల్వల, పెద్ద బొంకూర్, కొత్తపల్లి, మూలసాల, భోజన్నపేట, మారేడుగొండ మరియు గుర్రంపల్లి గ్రామాల్లో శుక్రవా రం రోజున అధికారులు, స్థానిక నాయ కులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాలను ప్రారంభించిన గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యు లు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గత బిఆర్ఎస్ పార్టీ 10 ఏళ్ల అధికారంలో ఉండగా 40 కిలోల బస్తాకు ఐదు కిలోల నుంచి పది కిలోల వరకు తరుగు పేర వరి ధాన్యం కటింగ్ చేసి రైతులను నిలువునా ముంచారు అన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి అయిదు పసలు వరి పండితే ఎక్కడ కూడా గింజ కటింగ్ జరగలేదని వడ్లు తడిసిన, మొలకలు వచ్చిన, రంగు మారిన రైతులకు ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం అమ్మించడం జరిగింది అన్నారు. ప్రభుత్వం సన్న వడ్లు పెట్టిన రైతులకు బోనస్ ఇవ్వడంతో సీడ్ కంపెనీలు కూడా వరి ధాన్యమును కటింగ్ చేయకుండా సీడు దాన్యమును ఎక్కువ ధర పెట్టి కొనడంతో పాటు అన్ని ఖర్చులు సీడ్ కంపెనీ వారే భరిస్తున్నా రని దానికి కారణం సీఎం రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. 2024 2025, 2026 లో సన్న వడ్లకు బోనస్ పెద్దపల్లి మండలంలో రైతులకు 42 కోట్ల 65 లక్షల వరకు రావడం జరిగింది అన్నారు. కెసిఆర్ ఈ రాష్ట్రంలో విద్యుత్ కోత ఉందని తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని, ఎక్కడ విద్యుత్ కోత ఉందో కెసిఆర్ ఏ చెప్పాలని ఇది ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నానని ఎమ్మె ల్యే అన్నారు. విద్యుత్ కోతలు ఉంటే ఇన్ని పంటలు ఎలా పండుతాయని అన్నారు. రైతులకు గత పది ఏళ్లలో సాగునీరు అందక ఇబ్బంది పడ్డారని ప్రస్తుతం ఈ సాగునీరు మాకు వద్దంటూ నాకు ఫోన్లు కూడా చేస్తున్నారని రైతుల సంక్షేమం కోసం ఒక్క గుంట ఎండకుండా సాగునీరు అందించాను అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వ్యవ సాయ మార్కెట్ చైర్మన్, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సింగిల్ విండో సీసీలు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొ న్నారు.

## ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

**కలెక్టర్ సత్యప్రసాద్**



**కథలాపూర్, ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పథకంలో నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని కలెక్టర్ బి.స త్యప్రసాద్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి పనుల పురోగతిపై అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. కూలీల సంఖ్య పెంపుపై చర్చించారు. పనులకు ఎక్కువ మంది కూలీలు వచ్చేలా చర్యలు తీసు కోవాలన్నారు. పనుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికీ పని కల్పించాలని పేర్కొన్నారు. పని ప్రదేశంలో సౌ కర్యాలు కల్పించాలని సూచించారు. నీడ, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి పనిని ఫొటో క్యాప్చరింగ్ ద్వారా ఎన్ఎంఎంఎస్ యాప్లో నమోదు చేయాలన్నారు. సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోరుట్ల ఆర్డీవో జీవాకర్, డీఆర్డీవో రఘువర ణ్, తహసీల్దార్ రమేష్ గౌడ్, ఎంపీడీవో శంకర్, ఏపీవో, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, హౌసింగ్ విభాగాల ఏఈలు పాల్గొన్నారు.




## ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం

**ఎండపల్లి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి,** ప్రజాస్వామ్యానికి గ్రామపంచా యతీ పునాది లాంటిదని,ఆ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యపడుతుందని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్త పేట సర్పంచ్ జీరెడ్డి మహేందర్ అన్నారు. జాతీయ పంచాయతీ రాజ్ ది నోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభను నిర్వహించారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజల భాగస్వా మ్యం ఎంతో అవసరం అన్నారు. వీధులన్నీ పరిశుభ్రంగా ఉంటే గ్రామం మరింత అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తున్నామని. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత. మురికి కాల్వల నిర్మాణం, సిసి రోడ్లు, రోడ్ల విస్తరణ, విదీపాలు ,అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎస్సీ కాలనీలోని మంచి నీటి బావిలో నీరు శుద్ధీకరణ, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రా మాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. గ్రామపం చాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**అంబరాన్నంటిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**రాయికల్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** ప్రగతి పాఠశాలలో గ్రాడ్యు యేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది. ఈ వేడుకలో భాగంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించి, వారి కి మెమెంటోలు అందజేసింది. ఉపాధ్యాయుల సేవలను ప్రశంసి స్తూ వారి కృషిని కొనియాడింది. 202526 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్ష ఫలితాలను కూడా ఈ సందర్భంగా ప్రకటించారు. నర్సరీ నుండి 9వ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్ర మం నిర్వహించబడింది. ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాలలో కూడా ప్రతిభ కన బరచాలని సూచించారు.

## గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించండి



**రామగిరి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :**ఆర్జీ 3 ఏరియాలో ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గించి క్రమం తప్పకుండా విధులకు హాజరుకావాలని జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ సూచించారు. 2025 జనవరి నుండి డిసెంబర్ వరకు 150 మస్టర్ల కంటే తక్కువగా, అలాగే ఈ సంవత్సరం జనవరి నుంచి మార్చి 31 వరకు 50 పనిదినాలు కూడా పూర్తి చేయని 51 మంది ఉద్యోగులను గుర్తించి, వారి కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక సిఎన్సిఓఏ క్లబ్లో కౌన్సిలింగ్ నిర్వ హించగా 30 మంది హాజరయ్యారు. గైర్హాజరు కారణాలను పరిశీలించిన కమిటీ, అనారోగ్య సమస్యలున్నవారు సంస్థ అందించే వైద్య సదుపాయాలు వి నియోగించుకుని ఆరోగ్యంతో విధుల్లో చేరాలని సూచించగా, గైర్హాజరు వల్ల కుటుంబ భవిష్యత్తుతో పాటు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలపై ప్రభావం పడుతోం దని జీఎం స్పష్టం చేశారు. అంతర్గత నియామకాల ద్వారా పదోన్నతులు సాధిస్తున్న ఉద్యోగులను ఆదర్శంగా తీసుకుని, భవిష్యత్తులో కూడా ప్రవర్తన మారకపోతే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఎం.రామచంద్రరెడ్డి, రవీందర్, శ్రీనివాస్, ఎస్వోటు జీఎం బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**వేములవాడ,ఏప్రిల్,24:ప్రజాజ్యోతి.** వేములవాడ అర్బన్ మండలం అనుపురం విలాసాగర్, జగ్గారా వుపల్లి, కొదురుపాకలోని ధాన్యం కొనుగోలు కేం ద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో శుక్రవారం పరిశీలించారు. రైతుల సౌ కర్యార్థం చేసిన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. తేమ శాతాన్ని పరిశీలించి, నిబంధనలకు అనుగుణం గా ధాన్యం కొనుగోళ్లు చేయాలని ఆదే శించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాలు పడితే ఇబ్బందులు కల గకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. *రైస్ మిల్లుల్లో తనిఖీ* విలాసాగర్ లోని సస్య లక్ష్మి, స్వస్తిక్ ఇండస్ట్రీస్, జగ్గారావు పల్లి లోని సుహాస్ ఆగ్రో రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలన్నారు.



## మధుర నగర్లో గ్రామ సభ



**గంగాధర ఏప్రిల్ 24:**(ప్రజా జ్యోతి) మండలంలోని మధుర నగర్ గ్రామంలో శుక్రవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్పంచ్ వేముల భాస్కర్ అధ్యక్షతన గ్రామ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలక వర్గం సభ్యులు పలు గ్రామ సమస్యల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తూము రాజు కుమార్, కార్యదర్శి, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎస్ సి వేణుమాధవ్కు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వినతిపత్రం అంతజేత



**గంభీరావుపేట ఏప్రిల్ 24 (ప్రజా జ్యో-తి);**గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కరెంటు సమస్య కొరకు శుక్రవారం రోజున సిరిసిల్ల బోర్డు ఎస్ సి, వేణుమాధవ్ ని కలిసి కొత్త పల్లిలో ఉన్న కరెంటు సమస్యల ను చెప్పడం జరిగింది వినతి పత్రం అందజేయడం జరిగింది . దీనికి గాను సానుకూలంగా స్పందించడం జరిగింది. గంభీరావుపేట తర్వాత మేజర్ గ్రామపంచాయతీ కొత్త పల్లి కి విద్యుత్ సిబ్బంది అవసరం ఉన్నది అని ఊర్లో వేణుగోపాల స్వామి రథోత్సవం సం దర్భంగా కొత్తపల్లిలో కరెంటు సమస్య లేకుండా చర్యలు తీసుకో వాలని ఎస్ సి వేణుమాధవ్ కు విన్నవించారు. సానుకూలంగా స్పందించి కొత్త సిబ్బందిని నియమిస్తా అని చెప్పారు. అని కొత్తపెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండిఆజాం తెలియజేశారు అనంతరం కలిసి వినతి పత్రం ఎస్సీ వేణుమాధవ్ కు అందజేశారు.



## జర్నలిస్టు ఫోరం కార్యవర్గాన్ని ఎన్నుకున్న జర్నలిస్టులు

**గంభీరావుపేట ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):**గంభీరావుపేట ఉమ్మడి మండల జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు : అరిగే రమేష్గౌరవ అధ్యక్షులు అబ్దుల్ రహీంసలహాదారు: గాదంశెట్టి రవీందర్ప్రధాన కార్యదర్శి :పల్లె శ్రీనివాస్ఉపాధ్యక్షులు : జీన్స్ రమేష్, నరేష్ చారి, గుడి కాడి శ్రీకాంత్.కా ర్యదర్శి : సిరిపురం ఆంజనేయులుకోశాధికారి : అర్జున్ రెడ్డి.సహాయ కా ర్యదర్శి : నరేష్ చారి, బోయ లక్ష్మణ్, కూడెల్లిభరత్, బ్రహ్మచారి,కార్యవర్గ సభ్యులు : మిట్టపల్లి ఆంజనేయులు ,వీరబత్తిని మల్లేశం, మహమ్మద్ షబ్బీ ర్,గణేష్, మహేష్,పరుచూరిఓన్నాలమహేష్లను ఎన్నుకున్నారు.

# పదేళ్లుగా ఉచిత నైపుణ్య శిక్షణ



**రాయికల్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జీఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నిర్వహిస్తున్న ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. గత పది సంవత్సరాలుగా అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్, హోమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్, టు వీలర్ బైక్ మెకానిక్ కోర్సుల్లో సుమారు 2100 మంది యువతీ యువకులకు శిక్షణ అందించగా, అందులో 1500 మంది ఉపాధి అవకాశాలు పొందినట్లు ప్రోగ్రాం అధికారి ఎం. మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, శిక్షణ పూర్తి చేసుకున్న యువతులు ఇంటి వద్దే వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. నేటి యువత చెడు అలవాట్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం యువత రక్షణ కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థ 'ఈగల్'ను ఏర్పాటు చేసిందన్నారు. శిక్షణా కేంద్రానికి అవసరమైన హాస్టల్ వసతుల కోసం రూ.30 లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే ప్రహరీ నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు కావడం ఆనందకరమన్నారు. జగన్నాథ్‌పూర్‌బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఒక టెక్నీషియన్‌గా ప్రారంభించి శాస్త్రవేత్తగా ఎదిగే అవకాశం యువతకు ఉందన్నారు. చేతివృత్తులు, స్వయం ఉపాధి ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రతి మండలంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని కార్పొరేట్ సంస్థలకు సూచించారు. ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర ప్రచారక్ లింగం శ్రీధర్ జీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప సేవ అన్నారు. శిక్షణ పొందిన యువత తమ పనిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఇన్‌చార్జి ఏ.ఎం రాజురెడ్డి, గీతారెడ్డి, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన యువతీ యువకులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.



## కాళేశ్వరం తీర్పుతో రాయికల్‌లో భారత రాష్ట్ర సమితి సంబరాలు

**రాయికల్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** శ్రీ కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై గౌరవ హైకోర్టు వెలువరించిన సానుకూల తీర్పును స్వాగతిస్తూ శుక్రవారం ఉదయం రాయికల్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. రాయికల్ మండల మరియు పట్టణ భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టి వల్లనే కోట్లాది ఎకరాలకు సాగునీరు అందుతోందని కొనియాడారు. రవీందర్, ఉపాధ్యక్షురాలు తురగ సౌజన్య, శ్రీధర్, బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్, మ్యాకల రమేష్, కొయ్యడి మహిపాల్, ఎద్దండి దివాకర్, వల్లకొండ మహేష్, బత్తిని నాగరాజు, ఎల్ ఆర్ మణికంఠ, పొట్టవతిని శ్రీధర్, కొక్కుల రంజిత్, కోల రాజు ఎనుగంటి రవి రాజేశ్వరరావు హరీష్ రావు రాములు సంతోష్ రావు నవీన్ పట్టణ స్థాయి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కొడిమ్యాల,ఏప్రిల్ 24,(ప్రజాజ్యోతి):** మండలంలోని గంగారం తండా, సూరంపేట, కోనాపూర్, హిమ్మత్రావుపేట, రాంసాగర్ గ్రామాల్లో సెర్ప్ (ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏయంసి వైస్ ఛైర్మన్ కొండూరి రాజేష్, సర్పంచ్‌లు వినోద్, గంగవ్వ, తిరుపతి, అనసూర్య, గంగారావు శుక్రవారం సంయుక్తంగా కేంద్రాలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలని సూచించారు. మల్లేశం, విరకుమార్, కమల, స్వరూప,, విఓఏలు రాజేశ్వరి, రాజమణి, స్వప్న, గ్రామ సంఘాల అధ్యక్షులు, మహిళలు, రైతులు, పాల్గొన్నారు.



## జగిత్యాల సభతో భారత రాష్ట్ర సమితికి నూతన ఉత్సాహం



**రాయికల్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి నిర్వహించిన పత్రికా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. జగిత్యాలలో పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్వహించిన బహిరంగ సభకు భారీగా ప్రజలు, రైతులు, దళితులు, బలహీన వర్గాల వారు తరలివచ్చారని, ఇది శుభ పరిణామమని పేర్కొన్నారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం రైతాంగానికి రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎకరాకు పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు రెండు ఎకరాలకు మాత్రమే పరిమితం చేసిందని విమర్శించారు. మద్దతు ధర రెండు వేల నాలుగు వందల రూపాయలు ఉండగా బయట మార్కెట్లో వెయ్యి ఎనిమిది వందల రూపాయలకే అమ్ముకోవాల్సి వస్తోందని, రైతులు ప్రతి క్వింటాల్‌కు ఆరు వందల రూపాయలు నష్టపోతున్నారని తెలిపారు. రైతు భరోసా పేరుతో ప్రకటించిన ఆరు వేల రూపాయల సాయం కూడా రైతులకు ఉపయోగపడడం లేదని, రుణమాఫీ కూడా ఆశించిన స్థాయిలో జరగలేదని ఆరోపించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని, ఎరువుల పంపిణీకి దరఖాస్తు విధానాలు పెట్టి రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలు కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితమయ్యాయని అన్నారు. సమాజంలో జనాభా పెరుగుతుంటే బలహీన వర్గాల శాతం ఎలా తగ్గిందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను రైతాంగ ప్రయోజనాల కోసం నిర్మించామని, మేడిగడ్డ అంశంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును దోషిగా చూపే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను పక్కనబెట్టి రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతుబంధు వర్తింపజేయాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## రైతు కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**ఎండపల్లి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి** ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని వెల్గటూర్ మండల ఇంచార్జ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లతిరుపతి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండలం లో మండల కేంద్రంతోపాటు చర్లపల్లి గుల్లకోట రాజారాం పల్లి, కొండాపూర్ వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలని రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించిందని,గత ప్రభుత్వ కాలంలో తప్ప తాలు పేరుతో కోతలు విధించేవారని పేర్కొంటూ, మన ప్రజా ప్రభుత్వం వచ్చాక మధ్యవర్తుల దోపిడీ లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా కొనుగోలు కేంద్రాల్లో చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తిరుపతి , గోపాల్ రెడ్డి, శైలేందర్ రెడ్డి, అనిల్ కుమార్ ఎంపీడీవో కృపాకర్, తులసీమాత ,గ్రామ శాఖ ల అధ్యక్షులు, అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు,రైతులు, హమాలీలు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్** కథలాపూర్, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఈ అవకాశాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని తాండ్రియాల, భూషణ్రావుపేట, సిరికొండ గ్రామాల్లో ఐకేపీ, దుంపేటలో ప్యాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్‌గౌడ్, మార్కెట్ చైర్మెన్ నారాయణ రెడ్డి, మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు చెదలు సత్యనారాయణ, తోట్ల అంజయ్య, హరిప్రసాద్, కల్లెడ గంగాధర్, కృష్ణ చారి, సర్పంచులు జంగ శివాని రంజిత్, మల్యాల రమేష్, ముదాం రవి, రాజగంగారాం, తిరుపతి కాంగ్రెస్ రాధ కృష్ణ, సంతోష్ పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి గింజనుకొంటుంది ప్రభుత్వం

**గొల్లపెల్లి ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి** గొల్లపెల్లి మండల్ వెంగాళాపూర్ నందిపల్లి బొంకూర్ గ్రామల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిఊరు సర్పంచులతో కలిసి ప్రారంభించిన బీమా సంతోష్

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సంతోష్ అన్నారు శుక్రవారం రోజున గొల్లపల్లి మండలం ఆ మూడు గ్రామల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారుఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించామని తెలిపారు గత ప్రభుత్వ కాలంలో తప్ప తాలు పేరుతో క్వింటాల్ కు నాలుగు నుంచి ఐదు కిలోల వరకు కోతల విధించేవారని అన్నారు మధ్యవర్తుల దోపిడీ లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా కొనుగోలు కేంద్రాల్లో చర్యలు తీసుకుంటున్నామని సంతోష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి వెంగాళాపూర్ సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి నందిపల్లి సర్పంచ్ విజేయ రాజేశ్వర్ బొంకూర్ సర్పంచ్ శిరీష శ్రీనివాస్ స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు



# సహకార సంఘాలపై ప్రభుత్వ కక్ష్య సాధింపు తగదు



**జగిత్యాలప్రతినిధి, ఏప్రిల్ 17 (ప్రజా-జ్యోతి):**సహకార రంగాన్ని కాంగ్రెస్ కార్యకర్తల పదవుల పందేలా మార్చడం సరికాదని, నామినేటెడ్ విధానం వీడి తక్షణమే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని పిఎసిఎస్ తాజా మాజీ అధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో పిఎసిఎస్ తాజా మాజీ అధ్యక్షులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేకనే ప్రభుత్వం అడ్డదారిలో నామినేటెడ్ కమిటీలను తెస్తోందని విమర్శించారు. సభ్యులే తమ నాయకులను ఎన్నుకునే హక్కును కాలరాయడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమేనని మండిపడ్డారు.ల్లాలోని 52 సహకార సంఘాలకు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రైతులతో కలిసి ప్రజాక్షేత్రంలో ఉద్యమిస్తామని, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జగిత్యాల, గొల్లపెల్లి, చందోలి, అనుకపల్లి,పోతారం తాజా మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పత్తి రెడ్డి మహిపాల్ రెడ్డి, రాజా సుమన్ రావు, వెంకట మాధవ్, మధుసూదన్ రావు, సాగర్ రావుతదితరులు పాల్గొన్నారు.



## సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ

**ఎండపల్లి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి**మండల పరిధిలోని సూరారంలో నూతన మహిళా సమాఖ్య భవనానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ కోడిపెల్లి కొమరమ్మ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం భవనాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ,పంచాయతీ కార్యదర్శి మహేందర్, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,గ్రామస్తులు పాల్గొన్నారు,

### కొనుగోలు కేంద్రానికి శాశ్వత స్థలం కేటాయింపు

**హర్షం వ్యక్తం చేసిన గ్రామ రైతులు...**



**జగిత్యాల రూరల్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):**జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామ రైతుల చిరకాల కోరిక నెరవేరింది. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకేపీ సెంటర్) నిర్వహణకు ఎదురవుతున్న స్థల సమస్యకు రెవెన్యూ అధికారులు శాశ్వత పరిష్కారం చూపారు.ఈ మేరకు శుక్రవారం రెవెన్యూ అధికారులు గ్రామంలో పర్యటించి, కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు అనువైన ఎస్ఆర్ఎస్పి (SRSP) ప్రభుత్వ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వేయర్ ద్వారా భూమిని కొలవించి, హద్దులను ఏర్పాటు చేశారు. ఏళ్ల తరబడి సాగుతున్న ఈ సమస్యను పరిష్కరించినందుకు గాను రూరల్ తహసీల్దార్ హకీమ్, ఆర్ఐ భూమయ్య, మరియు రెవెన్యూ సిబ్బందికి జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధి నర్సక్క, మరియు గ్రామ రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శాశ్వత స్థలం కేటాయింపుతో ఇకపై ధాన్యం విక్రయాల్లో రైతులకు ఇబ్బందులు తప్పుతాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి పిల్లలకు . బట్టలు. టోపీలు .అందజేత.

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .కిష్టంపేట గ్రామంలో గల. అంగన్వాడి 2 సెంటర్ లోఅంగన్వాడి టీచర్ దేవేంద్ర .విద్యార్థులకు .బట్టలు .టోపీలను .శుక్రవారం రోజున అందజేశారు. దేవేంద్రను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ భాగ్య. ఉపసర్పంచ్ మహేష్ కుమార్ .సెక్రటరీ భాగ్యలక్ష్మి. ఆయా. వనిత. వార్డు సభ్యులు. గీ సరాజు .గుంటి సుశీల .అనిత .అరవింద్. లక్ష్మీనారాయణ .విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధి హామీ కూలీలకు కాటన్ టవల్స్ పంపిణీ

**ధర్మారం,ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని రచ్చపల్లి, చింతలపల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని 150 కాటన్ తువ్వాలలు పంపిణీ చేసారు. ఉపాధి హామీ కూలీలకు ఎండలు ఎక్కువ ఉన్నందున వారికి తగు సూచనలు చేయడం జరిగింది.దీనికి ఉపాధి హామీ కూలీలు దామోదర్ రావు గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి సహాయం

**వేములవాడ,ఏప్రిల్,24:ప్రజాజ్యోతి.** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కొమ్ము పద్మ కీశే. నర్సయ్య దంపతుల కుమార్తె కొమ్ము రుచిత వివాహం ఈనెల 29న జరగ నుందని పెళ్లికూతురు తండ్రి నరసయ్య సంవత్సరం క్రితం అప్పులబాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారని మీ వంతు పేదింటి అడ్డబిడ్డ పెళ్లికి సహకారం అందించండి అని వారి బంధువులు కోరడంతో ట్రస్టు మరియు ఇతర వాట్సాప్ గ్రూపులలో ఈరోజు ఉదయం పోస్టు చేయగా నేటి సాయంత్రం వరకు దాతల ద్వారా 12098 రూపాయలు మరియు 50 కిలోల బియ్యం అందినాయని,దాతలు స్పందించి సహకారం అందిస్తున్నారని మొత్తం జమచేసి వచ్చిన నగదును ఈనెల 27వ తేదీన పెళ్లి కూతురు అమ్మ గారైన కొమ్ము పద్మకు అంద జేయడం జరుగుతుందని,అంతలోపు పేదింటి అమ్మాయి వివాహానికి సాయం చేయాలను కునే గొప్ప మనసున్న దాతలు *ట్రస్టు ఫోన్ పే/ గూగుల్ పే నం. 89855 88060 కు గాని 9246939388* నంబరుకు అందిస్తే ట్రస్టు ద్వారా కొంత కలిపి ఆడబిడ్డ పెళ్లికి అంద జేయడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.

## కవితక్క పార్టీ సభ ను విజయవంతం చేయగలరు నూనె మల్లేష్ యాదవ్



**వేములవాడ,ఏప్రిల్24 :ప్రజాజ్యోతి.** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 రోజున అద్వయ కాన్వెన్షన్ మునిరాబాద్ మేడ్చల్ లో నూతన రాజకీయ పార్టీ ఆవిష్కరణ సభకు నియోజకవర్గం లోని వేములవాడ పట్టణం వేములవాడ అర్బన్. వేములవాడ రూరల్. కోనరావు పేట. చందుర్తి రుద్రంగి కథలాపూర్ మేడిపల్లి బీమారం మహిళలు జాగృతి కార్యకర్తలు యువత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి సభ ను విజయవంతం చేయగలరని వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ నూనె మల్లేష్ యాదవ్ పిలుపు నిచ్చారు

## ఆర్టీసీ కార్మికుడి మృతిని ప్రభుత్వ హత్యగా పరిగణించాలి



**కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 24( ప్రజాజ్యోతి )**ఆర్టీసీ కార్మికుడి మృతిని ప్రభుత్వ హత్యగా పరిగణించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందారి శేఖర్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు 40 రోజుల ముందే నోటీసు ఇచ్చినా ప్రభుత్వం స్పందించలేదని ఆయన విమర్శించారు.ప్రభుత్వం నిర్లక్ష్యమే కార్మికుడి మృతికి కారణమని పేర్కొంటూ, బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి రాష్ట్రం కాలం నుంచే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అనేక పోరాటాలు జరిగినప్పటికీ, అది పూర్తిగా అమలు కాలేదని ఆయన గుర్తుచేశారు. 2023లో జారీ చేసిన జీ.ఓ..ద్వారా ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం నియామకాల విషయంలో హామీలు నిలబెట్టుకోలేదని విమర్శించారు.తెలంగాణ ఏర్పాటైనప్పుడు సుమారు 60 వేల ఉద్యోగులతో ఉన్న ఆర్టీసీ, ప్రస్తుతం 38 వేల మందికి పరిమితమైందని, ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో సంస్థను పూర్తిగా ప్రైవేటు చేయాలనే కుట్ర ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే నడపాల్సి ఉండగా, ప్రైవేటు సంస్థలకు అప్పగించడం సరికాదని అన్నారు.



## జనగణన నమోదు సమయంలో ఎటువంటి పొరపాట్లు జరగకూడదు

**రామడుగు,ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)** జన గణన నమోదు చేసే సమయంలో ఎటువంటి పొరపాట్లు జరగకూడదని రామడుగు తాసిల్దార్ రాజేశ్వరి సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం రామడుగు మండలం వెదిర గ్రామంలో ప్రభుత్వం చేపడుతున్న జన గణన నమోదు కార్యక్రమంలో భాగంగా జనగణన నమోదు చేసే ఎన్యూమరేట్ల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఎమ్మార్వో పాల్గొని మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని ,ప్రతి ఇంటి వివరాలను కచ్చితంగా సేకరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఇట్టి గణనలో సాంకేతికత వినియోగం, మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరణ విధానంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. అదేవిధంగా సూపర్వైజర్లు నిరంతరం ఎన్యూమరేట్ల పనితీరును పర్యవేక్షిస్తూ మార్గ నిర్దేశం చేయాలని ఆదేశించారు

# మండల ప్రజలు సెన్సెస్..సెల్ఫ్ ఎనిమిరేషన్ కుసహకరించగలరు

**తహసీల్దార్ రాచకట్ల సురేష్.**



**ఇల్లంతకుంట ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాచకట్ల సురేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తహసీల్దార్ మాట్లాడుతూ. సెల్ఫ్ ఎనీమిరేషన్ అనేది తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు ఇండ్ల జాబితా కోసం సర్వే నిర్వహించడం జరుగుతుందని ఎనిమిరేటర్స్ సూపర్ వైజర్స్ వచ్చినప్పుడు మీయొక్క డాటా చెప్పినప్పుడు ఈ మన యొక్క అక్యూరెట్ పొందుపర్చు కోవడం కోసం మీ ఫోన్ కు ఓటీపీ వస్తుందని దాని ద్వారా ఐ డీ నంబర్ వస్తుందని మండలంలోని సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ స్థానిక నాయకులు ఈ సెన్సెస్ సెల్ఫ్ ఎనిమిరెటర్స్ సూపర్ వైజర్స్ వచ్చినప్పుడు వీరికి సహకరించాలని తహసీల్దార్ కోరారు... అలాగే మీకు ఎలాంటి వివరాల కోసం అయినా మీ మొబైల్ లో ప్లే స్టోర్ లోకి వెళ్లి sc.cencus.gov.inకొట్టగానే సెల్ఫ్ ఎనిమిరేషన్ అని ఓపెన్ అవుతుందని దాంట్లో 34 ప్రశ్నలు ఉంటాయి అవి కాగానే మీ ఇంటికి ఎనిమిరేటర్స్ సూపర్వాజర్స్ వచ్చే నెల 11న రావడం జరుగుతుందని వారికీ కస్టమర్ ఐ డి నంబర్ చెప్పగానే ఓపెన్ అవుతుందని ఇంకా సెన్సెస్ పై ఎలాంటి సమస్యలు ఉన్న రెవెన్యూ సిబ్బంది రాజశేఖర్ ఫోన్ నంబర్ 9848351351 ను సంప్రదించగలరని తెలిపారు తెలంగాణ రాష్ట్రం లోనే ఈ సెన్సెస్ అనేది మొట్ట మొదటి సారిగా నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఎలాంటి ఆదర్య పడనవసరం లేదని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు రాయితిలు ఏద విదిగా రావడం జరుగుతుందని ప్రజలు యూత్ సహకరించి ప్రజా ప్రతినిధులు అందరు సహకరించగలరు అని తహసీల్దార్ రాచకట్ల సురేష్ కోరారు



## ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యపై టిఆర్ఎస్వి నిరసన

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)**ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని కలిగించిందని, బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం తీవ్రంగా ఖండనీయమని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పడానికి వెళ్లిన ప్రజా ప్రతినిధులపై ఇలాంటి చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండిపడ్డారు. ఇదేనా ప్రజాస్వామ్యం? ఇదేనా ఇంద్రమ్మ రాజ్యం? అంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజల పక్షాన నిలిచే నాయకులను అణచివేయడానికి పోలీసులు వినియోగించడం దుర్మార్గమని ఆరోపించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరెల్లి వినయ్ కుమార్, మాగంటి కిరణ్, మల్యాల ప్రవీణ్, సాదుల్ల శేఖర్, హైదర్, శశి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## రెండో విడత ఇండ్ల కుల గణనకు సూపర్వైజర్లకుఅవగాహన కార్యక్రమం

**గంభీరావుపేట ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)**గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం రోజున కేజీటి పీజీలో ప్రిన్సిపల్ విద్యా గణన (కలెక్టర్) సంస్థ బ్యాంకింగ్ అధికారి నుండి జనాభా లెక్కల ప్రకారం 2027లో భాగంగా 19042026 నుండి 21042026 మరియు 24042026 26042026 వరకు గంభీరావుపేట మండలంలో రెండు విడతల కార్యక్రమం ఇండ్ల గణనజర్ కార్యక్రమంగా, ఎన్వైజీ సూపర్‌స్టార్ కార్యక్రమంలో భాగంగా గల ఉన్నత పాఠశాల (బాలుర)లో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికీ ఛార్జ్ ఆఫీసర్ తహశీల్దార్ మారుతి రెడ్డి , ఆడెపు వేణు ఫీల్డ్ ట్రైనర్ మరియు ఆర్. ఐ ప్రశాంత్ గారు మరియు ఏ ఎస్ ఓ వంశీ పాల్గొని వారి సలహాలు మరియు సూచనలు ఇచ్చారు.

## రైతాంగ సమస్యలపై సమరశీల పోరాటాలు




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి )**కరీంనగర్ జిల్లాలో రైతాంగం అన్ని విధాలుగా పెద్ద ఎత్తున దోపిడీకి గురవుతున్నారని, దోపిడీకి వ్యతిరేకంగా సంఘటిత సమరశీల పోరాటాలు నిర్వహించి రైతాంగానికి అండగా ఉంటామని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు.కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈనెల 23, 24, 25 తేదీల్లో జరుగుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభల్లో కరీంనగర్ జిల్లా నుండి ఎంపిక చేసిన 15 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. శుక్రవారం రోజున జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికపై చర్చలో పాల్గొని, జిల్లా ఉద్యమ నిర్మాణం, జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. రాబోయే కాలంలో జిల్లాలో అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలపై నికరమైన, సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. భూ సమస్యలు, వరి కొనుగోలు కేంద్రాలు, సాగునీరు, పంటల బీమా, రైతు భరోసా, గిట్టుబాటు ధరలు, పెన్షన్, హెల్త్ కార్డులు, బ్యాంకు రుణాలు, నకిలీ ఎరువు పురుగు మందులు తదితర సమస్యలపై జిల్లా వ్యాప్త పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభలో జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్, సహాయ కార్యదర్శులు చెలుపురి రాములు, కె .అరుణ,శీలం అశోక్, జె. జనార్ధన్ రెడ్డి, కోశాధికారి బాసిర సంపత్ రావు, జిల్లా కమిటీ సభ్యులు కాల్వ సురేష్, తిప్పరబోయిన శ్రీకాంత్, సంజీవరెడ్డి రమేష్, తిరుపతి రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

**రామడుగు, ఏప్రిల్ 24,( ప్రజా జ్యోతి)**రామడుగు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఎంపీడీవో రాజేశ్వరి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుడి సంబంధిత జిరాక్స్ లను పరిశీలించారు. మండలం మొత్తం 171 మంది దరఖాస్తు చేసుకోగా ఇంటర్వ్యూకు 120 మంది హాజరైనట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రవణ్ కుమార్, వెటర్నరీ డాక్టర్, అగ్రికల్చర్ ఆఫీసర్, ఏపీఎం ఐకెపి, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.



## విద్యార్థులు కష్టించి చదివి. ఉన్నత శిఖరాలను అధిరోదించాలి.

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)**విద్యార్థులు కష్టించి చదివి చదువుకున్న పాఠశాలకు .వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని. క్రిసెంట్ విద్యాసంస్థల చైర్మన్ సయ్యద్ వజహాతుల్లా ఆయాజ్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండ లంలోని. ఇప్పలపల్లి గ్రామ సమీపంలో గల. క్రీసెంట్ పాఠశాల గ్రాడ్యుయేషన్ వేడుకలను శుక్రవారం రోజున. ఘనంగా నిర్వహించారు .విద్యార్థులు చేపట్టిన పలు సంస్కృతిక కార్యక్రమాలు సూపర్లను ఆకట్టుకున్నాయి .పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ జమీరుద్దీన్. ఉపాధ్యాయ బృందం. విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల గోసతో కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలడం ఖాయం



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 24( ప్రజాజ్యోతి )** ఆర్టీసీ కార్మికుల గోస తగిలి కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలడం ఖాయమని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటంతో, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు.నర్సంపేటకు చెందిన శంకర్ గౌడ్ మృతి ఆత్మహత్య కాదని, అది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని ఆయన ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు.ర్టీసీ సమ్మెపై స్పందించని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్, శంకర్ గౌడ్ మృతిపై రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు, ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికుల సమ్మె విషయంలో తక్షణమే చర్చలు జరిపి పరిష్కారం చూపాలని కోరారు.మహాలక్ష్మి ఉచిత పథకం కింద ఆర్టీసీకి ఇవ్వాల్సిన నిధులు బకాయి పడటం వల్ల సంస్థ ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని బేతి మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శంకర్ గౌడ్ మృతికి సంతాపంగా రెండు నిమిషాల మౌనం పాటించి, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.రాజు, టీ. శ్రీధర్, ఎం. సంపత్, అంబాల సృజన్ కుమార్, ముంజ నాగరాజు, పుప్పాల రమేష్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)**మండేపల్లి గ్రామంలో చలివేంద్రాన్ని సర్పంచ్ గాధగోని సాగర్ ప్రారంభించారు. చలివేంద్రం ద్వారా త్రాగడానికి నిరు అందుబాటులో ఉంటుందని ఎండకు డిహైడ్రేట్ అవుతుందని అత్యధికంగా నీరు తీసుకోవడం ద్వారా శరీరానికి ఎంతో మేలు అని చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. చలివేంద్రాన్ని ప్రారంభించడంతోపాటు ఫ్లెక్సీ పైన ప్లాస్టిక్ నిషేధమని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్లాస్టిక్ నిషేధమంటూ పేపర్ ప్లేట్లు వేసి అవగాహన కల్పించేలా చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాస సందీప్,వార్డు సభ్యులు అమరగొండ ప్రభుదాసు,తిమ్మనగరం దేవదాసు,మాజీ ప్రజా ప్రతి నిధులు కడారి రామ్ రెడ్డి,ప్రసాద్,ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య,రమేష్,రాము తదితరులు పాల్గొన్నారు.




## కవితక్క కొత్త పార్టీ ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలి



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో విలేకరులతో ఎల్లారెడ్డిపేట మండల ఇన్చార్జ్ కదిరే భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 రోజున కన్వెన్షన్ ముషీరాబాద్ మేడ్చల్లో నూతన రాజకీయ పార్టీ ఆవిష్కరణ సభకు ఎల్లారెడ్డిపేటలోని అన్ని గ్రామాల నుండి మహిళలు జాగృతి కా ర్యకర్తలు యువత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఎల్లారెడ్డిపేట భాస్కర్ మండల ఇన్చార్జి పిలుపునిచ్చారు.

# బంద్ నేపథ్యంలో ఆర్టీసీ డిపోలను మంథని, గోదావరిఖని సందర్శించిన డీసీపీ



**మంథని, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** ఆర్టీసీ బంద్ పిలుపు నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని మంథని, గోదావరిఖని ఆర్టీసీ డిపోలను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి శుక్రవారం పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిపోలలో పరిస్థితులను సమీక్షించి, ఆర్టీసీ ఉద్యోగులతో, డిపో మేనేజర్లతో ప్రత్యక్షంగా మాట్లాడారు.ఈ సందర్భంగా డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ సమ్మెను ప్రజాస్వామ్యపరమైన హక్కుగా గౌరవిస్తున్నప్పటికీ అది పూర్తిగా శాంతియుత వాతావరణంలోనే నిర్వహించుకోవాలని సూచించారు. బంద్ సమయంలో ఎటువంటి ఉద్రిక్తతలు లేదా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ సహకరించాలని కోరారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, అధికారులపై దాడులకు పాల్పడినా అలాంటి వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగుల సమస్యలను శాంతియుతంగా వ్యక్తపరచాలని, చట్టాన్ని గౌరవిస్తూ ప్రవర్తించాలని సూచించారు.సమ్మె కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లో చేరినా, అలాగే ఆర్టీసీ డ్రైవర్లు తిరిగి డ్యూటీలో చేరినా వారికి ఎటువంటి బెదిరింపులు లేకుండా పోలీస్ శాఖ తరపున పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. డిపో పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన డీసీపీ, విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డిపో, బస్ స్టాండ్ పరిసరాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలపై వెంటనే స్పందించాలని సూచించారు. ఆర్టీసీ సిబ్బంది మరియు ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. బంద్ సందర్భంగా ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని, వదంతులను నమ్మకూడదని, ఎటువంటి సమస్యలు గమనించిన వెంటనే పోలీస్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, మంథని, గోదావరిఖని వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లు బి.రాజు, ఇంద్రసేనారెడ్డి, మంథని సబ్ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్టీసీ డీఎంలు, పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సాఫీగా నిర్వహించుకోవాలి

**మంథని, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** రైతులకు అందుబాటులో గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించుకోవాలని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో మంథని మండలం గద్దలపల్లి లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి ప్రారంభించారు. మండలంలోని ఆరెంద, నాగెపల్లి, బిట్టుపల్లి, గోపాల్ పూర్, చిన్న ఓదాల కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు నాగుల శారద-రాజయ్య, జాడి రామస్వామి, గుమ్మడి సమ్మయ్య, పోగుల లావణ్య-మహేందర్, మేడ రాజయ్య, తోంబురపు సుజాతతిరుపతి లు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతు పక్షపాతిగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ రబీ సీజన్ లో ఆయకట్టు చివరి భూముల వరకు కెనాల్ వాటర్ అందించడం జరిగిందని తెలిపారు. రైతు సంతోషమే మా సంతోషమని అన్నారు. అశోక్ కుమార్, ప్రసాద్, సాదుల శ్రీకాంత్, ప్రవీణ్, కుమార్, రమేష్, సాగర్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, మహేందర్, , శ్రావణ్, బాపు, రమాదేవి, చంద్రు రాజమల్లు,రాజయ్య, , రైతులు, హమాలి సంఘం నాయకులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



**ధర్మారం,ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని రామయ్యపల్లె గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ పౌడర్ ప్యాకెట్లను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మూలమంగ మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ఎండాకాలంలో కూలీలు ఆరోగ్యంగా ఉండేందుకు,డీహైడ్రేషన్ సమస్యలు రాకుండా నివారించేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉపయోగపడతాయని తెలిపారు.కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజ రాణి,ఉపాధి హామీ మేట్ కనుక్కుంట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే
# హిందూ సమ్మేళనాల లక్ష్యం



**గంభీరావుపేట ఏప్రిల్ 24 ,(ప్రజా జ్యోతి):-** హిందూ సమాజాన్ని జాగృతం చేసి, సమైక్యపరచి మన దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు గంభీరావుపేట మండలం లింగన్నపేట,హిందూ ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు రాధాకృష్ణశర్మ పంతులు అధ్యక్షతన గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట గ్రామంలో శుక్రవారం రోజున రంగనాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేశపతి ఆమోగ్ , వ్యాసోజుల రాధాకృష్ణశర్మ దేశపతి సుదర్శన శర్మ హాజరై దాదాపు 1000 మందితో శ్రీ వెంకటేశ్వర ఆలయం నుండి, రంగనాయక ఫంక్షన్ హాల్ వరకు, భాజా భజంతులతో, జైశ్రీరామ్ నినాదాలతో లింగన్నపేట మార్మోగింది, రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ ,రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందువు అనేది ఒక మతం కాదు ఒక జాతి అని అన్నారు. సుమారు 50 దేశాలలో, లక్ష గ్రామాలలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం శాఖలుగా ఏర్పడి హిందూ సమాజ జాగృతి, ఐక్యత చైతన్యం కోసం పనిచేస్తుందన్నారు.

**అలాగే పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు**

హిందువులు సంఘటితంగా ఐక్యతగా లేకపోవడం వలన స్వతంత్రత కోల్పోతున్నామని, నేటి కాలమాన పరిస్థితుల్లో ఎదురవుతున్న అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరమన్నారు.గ్రామ ప్రజలు హిందూ బంధువులు, వేద పండితులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు,రాజకీయ నాయకులు, మహిళలు, పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## గ్రామీణ స్వయంపాలనకు పునాది పంచాయతీరాజ్ వ్యవస్

**రామగిరి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మూల సమ్మిరెడ్డి, సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ గ్రామీణ స్వయంపాలనకు పునాది అయిన పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గ్రామస్థులందరూ అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని శుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు స్థానిక సంస్థలతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరమని చెప్పారు. పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో శుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటకం, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం గ్రామ సభలో గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉండాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, ఎంఎల్‌హెచ్పీ కర్రావుల నవ్య, ఏఎన్ఎమ్ మన్నాల రాణి, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్, ఆశావర్కర్లు మేడ స్వరూప, గడ్డం సునీత తదితరులు పాల్గొన్నారు.



## ఆలయానికి సౌండ్ సిస్టం వితరణ

**మంథని, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** మంథని మండలం కన్నాల గ్రామంలో కొలువై భక్తుల పాలిటి కొంగు బంగారం గా పూజలు అందుకుంటూ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి ముసుకుల రమేష్ రెడ్డి సౌండ్ సిస్టం విరాళంగా అందజేశారు. కన్నాల గ్రామానికి చెందిన స్వర్గీయ ముసుకుల రాఘవరెడ్డి జ్ఞాపకార్థంగా అమెరికాలో ఉంటున్న ఆయన మనుమడు ముసుకుల రమేష్‌రెడ్డి సౌండ్ సిస్టం విరాళంగా అందించారు. సర్పంచ్ గట్టయ్య యాదవ్ అడిగిన వెంటనే రూ. 50 వేల విలువ చేసే సౌండ్ సిస్టంవిరాళం అందజేసిన ముసకుల రమేష్ రెడ్డి కుటుంబంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుతూ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, ఉప సర్పంచ్ గాదె దివ్యసంజీవరెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## లిటిల్ పెబ్బెల్స్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే

**రామగిరి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కల్వచర్లలో గల లిటిల్ పెబ్ల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలు శుక్రవారం సెంటినరీ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రిన్సిపల్ పద్మావతి చైతన్య కృష్ణ అధ్యక్షత వహించగా, మండల విద్యా అధికారి కొమరయ్య, మాజీ జెడ్పిటిసి గంట రమణారెడ్డి అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులు ప్రత్యేక దుస్తుల్లో స్టేజ్‌పైకి వచ్చి సర్టిఫికెట్లు అందుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించగా, ప్రతి ప్రదర్శనకు తల్లిదండ్రులు చప్పట్లతో ప్రోత్సహించారు. కార్యక్రమం ముగింపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

**చొప్పదండి, ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):** చొప్పదండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2025 26 సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ లోన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 122 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 95 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు, పశు వైద్యాధికారి శశికాంత్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మమత, ఏపిఎం సంపత్ పాల్గొన్నారు.

